# పాండెమిక్ అంటురోగ నిరోధక పథకము యొక్క ముఖ్యాంశాలు

## విద్యార్థుల, ఉద్యోగుల భద్రతను పాండెమిక్ పథకము ద్వారా పీలుబోర్డు వారు తీసుకునే జాగ్రత్తలు

---

*పాండెమిక్ అంటే ఏమిటి?*

పాండెమిక్ అన్నది చాలా త్వరగా వ్యాపించే అంటురోగము. పాండెమిక్ రోగములలో సాధారణముగా వచ్చేది "ఇంఫ్లుయెంజ" - పాండెమిక్ ఫ్లూ అనేది ఊపిరి తిత్తులకు సంభంధించిన తీవ్రమైన కొత్త వైరల్ అంటురోగము. ఈ జబ్బు కొత్త ఫ్లూ వైరస్ వచ్చినప్పుడు చాలా త్వరగా వ్యాపిస్తుంది. ఈ కొత్త వైరస్ ను నిరోధించే శక్తి మానవులలో చాలా తక్కువ లేదా అసలు లేదని చెప్పవచ్చు.

*పాండెమిక్ ఎప్పుడు వస్తుంది?*

ఇలాంటి పాండెమిక్ అంటురోగము ఎప్పుడు వస్తుంది అన్నది నిపుణుల ఊహకు కూడా అందదము లేదు. కానీ, చారిత్రకముగా చూస్తే, ప్రతి 100 సంవత్సరములలో మూడు లేక నాలుగుసార్లు సంభవించ వచ్చును. ఇందు కోసము ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు ఫెడరల్, ప్రొవింషియల్ మరియు ప్రాంతీయ ఆరోగ్య శాఖాధికారులు ఈ అంటురోగాన్ని నిరోద్ధించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు.

**ఎంత మంది బాధితులు అయ్యే అవకాశము ఉన్నది?**

ఈ అంటురోగము వ్యాప్తి చెందినప్పుడు, ఉద్యోగస్తులలో 40 నించి 60 శాతం వరకు విధులకు హాజరు కాలేక పోవచ్చునని నిపుణుల అభిప్రాయము. అందువలన పీల్ బోర్డు వారి ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలకు నియోగించబడ్డ ఉద్యోగులు, పాల్గొనలేక పోవుట వలన అవి రద్దు కావచ్చును కూడా.

*పీల్ బోర్డ్ వారి పాండెమిక్ అంటురోగ నివారణ పథకము ఏమిటి?*

పీల్ బోర్డ్ వారు అంటురోగ నివారణకు సర్వసన్నధులై ఉన్నారు. 2005-06 స్కూలు సంవత్సరములో అన్ని స్కూల్స్ మరియు కార్యాలయముల కొరకు పీల్ బోర్డు వారు అంటురోగ నివారణ పథకాన్ని తయారు చేసారు. ఈ పథకమును రూపొందించడములో పీల్ బోర్డు వారు ప్రభుత్వ, విద్య మరియు ఆరోగ్య శాఖల అధికారులతోనూ, తమ ఉద్యోగ సంఘాలతోను సన్నిహిత సహకారము తీసుకున్నారు.

అంటారియోలో ఈ పాండెమిక్ అంటురోగము వచ్చినప్పుడు పీల్ బోర్డు వారు తమ పథకాన్ని అమలులో పెడతారు. ఈ అంటురోగ సంధర్భముగా, ఈ రోగ తీవ్రతను అంచనా వేసే ప్రభుత్వ మరియు ఇతర ఆరోగ్య శాఖల అధికారుల సలహాలను సూచనలను పీల్ బోర్డు పాటిస్తుంది.

ఇటువంటి సంధర్భములో ప్రొవిన్షియల్ ప్రభుత్వ అధికారుల సలహాలను పాటించి నిరపాయకరముగా ఉన్నంత వరకు స్కూళ్ళను నడుపుటకై పీల్ బోర్డు వారు ప్రాముఖ్యతను ఇస్తారు. ఈ పరిస్థితి తీవ్రతను బట్టి విద్యార్థుల, ఉపాధ్యాయుల శ్రేయస్సును దృష్టిలో నుంచుకొని స్కూల్స్ మరియు కార్యాలయములను మూసివేయుటం గురించి పీల్ బోర్డు ఆలోచిస్తుంది.

### *పాండెమిక్ కాలంలో అన్ని పనులు ఎప్పటిలాగ కొనసాగుతాయా?*

ఈ పాండెమిక్ అంటారియో రాష్ట్రంలో బయట వున్నంతవరకు దాని సాధారణ సేవలన్నిటిని పీల్ బోర్డు మామూలుగా నడుపుతుంది. కాని ఈ పాండెమిక్ రాష్ట్రంలో వ్యాపించినదని తెలిసిన వెంటనే తన నివారణ పథకాన్ని బోర్డు అమలు చేస్తుంది. పర్యవసానంగా, చాల వరకు పనులు కొనసాగుతాయి కాని వాటిలో చాలా మార్పులు ఉండవచ్చును. రాష్ట్రంలో పాండెమిక్ వ్యాపించియున్నప్పుడు, స్కూళ్ళు తెరిచి ఉన్నా, ఆశించినట్లుగా కార్యకలాపాలు అదే స్థాయిలో జరగక పోవచ్చును.

### *రాష్ట్రంలో పాండెమిక్ ఉన్నప్పుడు ఏయే కార్యకలాపాలు కొనసాగుతాయి?*

పైన తెల్పిన విధముగా అంటారియో రాష్ట్రంలో పాండెమిక్ అంటురోగ పరిస్థితులున్నప్పుడు చాలవరకు ప్రభుత్వ కార్యకలాపాలన్ని జరుగుతునే ఉంటాయి. కాని ఆశించినట్లుగా కార్యకలాపాలు అదే స్థాయిలో జరగక పోవచ్చును. సాధ్యమైనంత వరకు ఈ క్రింద వ్రాసిన కార్యకలాపాలు జరుపుటకు ప్రయత్నిస్తాము.

- బోధన, పరీక్షలు, రిపోర్టులు.
- స్కూలు పిల్లల ప్రయాణ సదుపాయము- స్కూళ్లు తెరిచి ఉన్నన్నాళ్లూ, బస్సులు యధావిధిగా నడుస్తాయి.
- పిల్లల సంక్షేమము- అపాయకరమైన పరిస్థితులు ఎదురయ్యేవరకు, సంక్షేమ కెంద్రాలు తెరిచి ఉంటాయి.
- సహాయ ఉపాధ్యాయులు- స్కూళ్ళలో పాఠాలు, సూపర్ విజన్ సరి అయిన స్థాయిలో జరుగడానికి అవసరమయినపుడు సహాయ ఉపాధ్యాయులను వినియోగించడానికి అధికారులు ప్రయత్నిస్తారు.
- స్వయంసహాయకులు- పీల్ స్కూళ్ళలో మాములుగా జరిగే పరిశీలనా కార్యక్రమం కొనసాగుతుంది.
- కాంటీను మరియు అతిథి కార్యక్రమాలు.
- మెయిన్ టెనెంస్ సేవలు- ఉష్ణోగ్రత, సమశీతోష్ణత, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సేవలు మరుయు వాటి రిపేర్లు.
- పదార్ధముల సేకరణ.
- సదుపాయాల రక్షణ- స్కూళ్ళు మూతబడినప్పుడు, అదనపు సిబ్బందిచే రక్షణ సౌకర్యాలు కల్పించబడును.
- బోర్డు సమావేశాలు- మామూలుగా కాని ఈమైల్ ద్వారా కానీ సమావేశాలు తరుచుగా నిర్వహించబడవచ్చును.
- అత్యవసర సహాకర బృందాలు- పని చేస్తాయి, కానీ మామూలు పద్ధతిలో కాదు.
- అవసరమైన వస్తువుల కొనుగోలు
- తపాలా మరియు ముద్రణ సౌకర్యాలు.

### *ఇటువంటి పాండెమిక్ సందర్భములో ఎట్టి కార్యక్రమములు నిలపబడుతాయి?*

మన సమాజాలకు అత్యవసర సేవలు అందిచడం కొరకు పాండెమిక్ సందర్భములో, ఈ క్రింద కార్యకలాపాలు నిలిపివేయబడును:

- విద్యకు సంబంధించని పనులు.
- స్కూళ్ళలో జరిగే ఆహార పథకాలు- పిజ్జా రోజుల లాంటివి.
- విజ్ఞాన, విహార యాత్రలు- ముందుగా నిర్ణయించి తల్లితండ్రులు సొమ్ము చెల్లించినటువంటి విజ్ఞాన, విహార యాత్రలతో సహా అన్నీ రద్దుచేయబడును.
- స్కూల్ కౌన్సిల్ సమావేశాలు- ప్రింసిపాల్, కౌన్సిల్ చైరమన్ తో తరుచు చర్చలు జరుపుతారు.
- ఉద్యోగ అభివృద్ధి కార్యక్రమములు
- ఉద్యోగుల సమావేశములు- స్కూలు బయట జరిగే సదర సమావేశాలు రద్దు చెయబడును లేదా టెలికాన్ ఫెరంస్ ద్వారా నిర్వహించబడును.

- స్కూల్ ప్రాంగణములో స్కూల్ పని చేయు సమయముల తరువాత జరిగే కార్యక్రమములకు ఇచ్చిన పర్మిట్లు, అదనపు విద్యార్హతలు కలిగించే పథకములు, రాత్రి మరియు వేసవి పాఠశాలలు.
- ప్రజలు ఉపయోగించుకొనే స్కూళ్లు- స్కూళ్ల మూసివేసాక జరిగే కార్యక్రమాలు / స్కూళ్లలొకి ప్రవేశము మరియు అంతర్జాతీయ భాషా కార్యక్రమములు.
- ఇంటి వద్ద లభించే బోధన.

***ఈ పాండెమిక్ అంటారియోలో సంభవించిన సందర్భములో, ప్రజలకు, ఉద్యోగులకు, పీల్ బోర్డ్ వారు ఎలా తెలియచేస్తారు?***

పీల్ బోర్డ్ వారు ఉద్యోగులకు, విద్యార్థులకు, తల్లితండ్రులకు మరియు ప్రజలందరికి ఎప్పటికప్పుడు వారి పథకాలను తెలియచేయు బాధ్యతను తీసుకున్నారు. పీల్ బోర్డ్ వారు ఈ పాండెమిక్ అంటారియో రాష్ట్రంలో కానీ, బయట కానీ, సంభవించే అవకాశములు ఉన్నవని ముందుగా తెలిసినప్పుడు పీల్ ప్రజలందరికీ తెలుపుటకు ఒక సంపూర్ణ సమాచార పథకమును రూపొందించారు.

అంటారియో రాష్ట్రంలొ ఈ పాండెమిక్ సంభవించినప్పుడు, పీల్ బోర్డ్ వారు ఈ సంపూర్ణ సమాచారమును మరియు పాఠశాల పరిస్థితులను రెండు విధములగా తెలియచేయుదురు:- పీల్ బోర్డ్ వారి వెబ్ సైట్- www.peelschools.org మరియు పాండెమిక్ ఫోన్ లైన్ ద్వారా.

రాబొవు నెలలలో ఈ పాండెమిక్ సంభవించినప్పుడు, తీసుకొనవలసిన జాగ్రత్తల విషయములో మేము పని చేస్తూ, క్రొత్త సమాచారమును మీకు తెలియ చేస్తూ ఉంటాము.